శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గంగమ్మ, మహాలక్ష్మమ్మ ఉత్సవం



**అల్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** అల్లూరుపేట శివాలయం వద్ద వెలసివున్న పెద్దగంగమ్మ, మహాలక్ష్మమ్మ ఉత్సవాన్ని ఆదివారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అబిషేకాల అనంతరం సాయంత్రం అమ్మవార్లకు పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, మంగళవా యిద్యాలు, బాణాసంచా శబ్దాల నడుమ అల్లూరుపేట పురవీధులలో అమ్మవార్లు ఉత్సవానికి బయలుదేరగా భక్తులు నైవేద్యాలు సమర్పించారు. అమ్మవార్లను దర్శించుకునేందుకు తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి టిడిపి శ్రేణులతో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నాం వరకు అమ్మవార్ల ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

## గ్రామ జలసంఘం పథకంపై అవగాహన



**సైదాపురం, ఫిబ్రవరి 12 ,ప్రభాతవార్త** స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహన్‌రావు ఆధ్వర్యంలో గ్రామ జలసంఘం పథకంపై పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వైఎస్సార్‌కేపీ సభ్యులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో గ్రామ జలసంఘం కింద ప్రభుత్వం మండలంలోని 13 గ్రామ పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందని, ఈ పంచాయతీ పరిధిలో తొమ్మిది మంది సభ్యులతో గ్రామ జలసంఘం టీమ్ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందులో పంచాయతీ కార్యదర్శుల, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సెల్ఫ్‌హెల్ఫ్ గ్రూపు మెంబరు సభ్యులు ఉంటారని తెలిపారు. అలాగే గ్రామ జలసంఘం పేరుతో జాయింట్ అకౌంట్‌ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. తాగునీరు పైపు లైన్‌లు, కుళాయి కనెక్షు తదితరవి మంజూరు చేయడం జరుగుతుందని, ఈ పనులు కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తారని డీఈ మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, ఏవో పురుషోత్తం శివకుమార్, ఏపీఎం రాధమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ నెల్లూరు శివప్రసాద్‌ను అభినందించిన మంత్రి



**ముత్తుకూరు, ఫిబ్రవరి12, ప్రభాత వార్త** దానులు ఇవ్వడంలో కొంత మందికే అది సాధ్యమవుతుంద´ని,విలేజ్ క్లీనిక్ కోసం పై మాజీ జడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్,స్థలాన్ని వారి తల్లిదండ్రులైన వీరయ్య ,శంక రమ్మ, జ్ఞాపకార్ధం స్థలం ఇచ్చినందుకు ఆయనకు వారి కుటుంసభ్యులను మంత్రి అభినందిం చారు. గ్రామస్తులు,మండల కన్వీనర్ మెట్టా విష్ణు వర్ధన్‌రెడ్డి అభినందించారు.

## స్పర్శ కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు



**నెల్లూరు,ఫిబ్రవరి12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కల్లూరుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్పర్శకుష్టువ్యాదిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా లెప్రసి,ఎయిడ్స్,టిబి అధికారి డ్టార్ ఎస్‌కె.ఖాజావలి పాల్గొని మాట్లాడారు. గతంలో ఈ వ్యాధిపై అనవతసరపు అపోహలు ఉండేవని, ప్రభుత్వాలు తీసుకున్న అనేక నిర్ణయాలతో ప్రస్తుతం ఈ వా్యది చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. అనంతరం వ్యాధిని గుర్తించటం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సతీష్, నారాయణ, వెంకటయ్య, డాక్టర్ జ్యోతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి బేల్దారి మృతి

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త స్థానిక హరిహరనాథపురం ప్రాంతంలో బేల్దారి పనులు చేస్తూ ప్రమాదవశాత్తు తీగలు తగిలి నాగభూషణం అనే బేల్దారి మృతి చెందాడు. నగరంలోని ఉమ్మారెడ్డి గుంటకు చెందని నాగభూషణం(52) బేల్దారి పనులకు పోతూ జీవనోపాధి సాగిస్తున్నాడు. సోమవారం బేల్దారి పనులు చేసే క్రమంలో 11కేవీ విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. ఉదయాన్నే పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** :కోవూరులోని పెన్నానది పరివాహక ప్రాంతమైన పోతిరెడ్డిపాలెం పరిధిలో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతదేహం గుర్తు పట్టలేని విధంగా ఉబ్బిపోయి ఉందని , వయస్సు సుమారు 30 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని ఎస్సై తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. గుండు చేయించుకుని ఆనవాళ్లు ఉన్నాయని, శవం మీద తెలుపు, ఎరుపు రంగు గీతల చొక్కా, గ్రే కలర్ కాటన్ ప్యాంట్ వేసుకుని ఉన్నాడని, చొక్కా కాలర్‌పై డీఎన్‌కే తాండూర్ అనే టైలర్ లేబుల్ ఉందని , మృతుని జేబులో కంటి అద్దాల బాక్స్, బాక్స్ మీద తెలంగాణ కంటి వెలుగు అనే తెలుగు అక్షరాలు కలిగి ఉన్నాయన్నారు. దీనిని బట్టి మృతుడు తెలంగాణ రాష్రం తాండూరు ప్రాంతానికి చెందిన వాడై ఉంటాడని భావిస్తున్నామన్నారు. ఎవరైనా ఆచూకీ తెలిసిన వారు కోవూరు పోలీస్‌స్టేషన్ దృష్టికి తీసుకురావాలన్నారు.

## వరి తెగుళ్లు నివారణపై రైతులకు అవగాహన



**సైదాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** మండల పరిధిలోని లింగ సముద్రం, అనంతమడుగు గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రా లను మండల వ్యవసాయాధికారిణి హైమావతి సోమవారం పరిశీ లించారు. అనంతరం పాలూరు రైతు భరోసా పరిధిలోని నల్లబట్లపల్లి గ్రామంలో రైతులు వేసిన వరి పొలాలను ఆమె పరిశీ లించారు. ఈ సందర్భంగా ఈ వరి పొలంలో ఎక్కువగా ఆకు మడత పురుగు, రెక్కల పురుగు, కాండంతొలుచు పురుగు ఉందని రైతులకు తెలిపారు. ఆకు ముడత పురుగు నివారణకు రైతులు వరిని తాడుతో అటుఇటు కదిలించినయెడల పురుగు బయటకు వచ్చి చనిపోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే క్లోరిఫైరిపోస్ 2 మి.లీ ఒక లీటరు నీటికి వాడటం వలన నివారించవచ్చని తెలిపారు. వరి తెగుళ్ల నివారణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించి అవగాహన కల్పించారు. ఆమె వెంట వ్యవసాయశాఖ అసిస్టెంట్లు కుమారి, రాజారావు, రైతులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వివరాలు గుర్తింపు

**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి వివరాలు సేకరించిన పోలీసులు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడు మంది మృతి చెందగా ఆరుగురిని పోలీసులు గుర్తించారు. ఒక వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని సెల్‌ఫోన్ సిమ్ సంఘటన ప్రదేశం వద్ద పడివుండగా దాని ద్వారా గుర్తు తెలియని వ్యక్తి ఆధారాలను సోమవారం పోలీసులు సేకరించారు. వైఎస్‌ఆర్ కడప జిల్లాకు చెందిన దేవర రూపెన్‌చక్రవర్తి (37)గా పోలీసులు గుర్తించారు. మృతుడు చెన్నైలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌గా పనిచేస్తున్నారు. సెల్ సిమ్ ఆధారంగా మృతుని తల్లి మాణిక్యమ్మ, తమ్ముడు ప్రభుల్‌కుమార్‌లకు చక్రవర్తి మృతదేహాన్ని అప్పగించారు.

# ఆత్మకూరుకు మాజీ మంత్రి 'ఆనం' రాం రాం

- వెంకటగిరివైపు ఆనం చూపు
- ఆత్మకూరులో కొత్త అభ్యర్థికై అన్వేషణ
- మారుతున్న సమీకరణాలు
- కాక పుట్టిస్తున్న జిల్లా రాజకీయాలు



**ఆత్మకూరు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా తెలుగుదేశంపార్టీ రాజకీయాలు ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ రోజురోజుకు శరవేగంగా సమీకరణాలు మారిపోతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి ,వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి రాజకీయ పయనంకు సంబంధించి ఒక స్పష్టత వచ్చినట్లు సమాచారం. నారా లోకేష్ యువగళ యాత్రతో ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొంతకాలం పాటు స్తబ్ధుగా ఉన్నారు.

వెంకటగిరి అసెంబ్లీ బరిలోనే పోటీచేస్తారని కథనాలు విన్పిస్తున్న తరుణంలో ఇటీవల ఆత్మకూరు మండల పరిధిలోని అల్లీపురంలో నారా భువనేశ్వరి నిర్వహించిన 'నిజం గెలవాలి' కార్యక్రమంలో ఆనం ప్రత్యక్షం కావడంతో ఆయన ఆత్మకూరు బరిలోనే ఉంటారని ఆయన వర్గీయులంతా ఉత్సాహంలో ఉన్నారు. తాజాగా వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని బాలాయపల్లి మండల సర్వసభ్య సమావేశంలో వెంకటగిరి శాసనసభ్యుని హోదాలో హాజరైన ఆనం రామనారాయణరెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏదో ఒక రాజకీయ పార్టీనుంచి వెంకటగిరి నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా పోటీచేస్తానని సంచలన వాఖ్యలు చేశారు. ఈనేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఆయన పోటీకి పూర్తిస్థాయిలో విరమించుకొని వెంకటగిరివైపే పయనమైనట్లు తెలుస్తోంది. తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం నుంచి కూడా వెంకటగిరిలో రాం నారాయణరెడ్డి అభ్యర్థిత్వానికి ఆదివారం రాత్రి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు విశ్వసనీయ సమాచారం.

దీంతో ఆత్మకూరు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వివిధ పథకాలను రూపకల్పన చేసుకొని విజయీభవ యాత్ర పేరుతో అట్టహాసంగా విజయగర్వంతో ప్రజల వద్దకు వెళుతున్నారు.
అభ్యర్థి పరంగా ధీటైన అభ్యర్థిగా ఇప్పటికై రాజకీయ వర్గాల్లో చర్చలు నడుస్తున్న నేపథ్యంలో ఆత్మకూరులో రాం నారాయణరెడ్డి లేని లోటు తెలుగుదేశంపార్టీకి తీవ్ర స్థాయిలో నష్టాన్ని చేకూర్చే ప్రమాదం ఉంది. ఈనేపథ్యంలో విక్రమ్‌రెడ్డిపై పోటీచేసేందుకు ధీటైన అభ్యర్థికోసం తెలుగుదేశం అధిష్టానం తీవ్ర స్థాయిలో కసరత్తు మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. మొదటగా రెడ్డి సామాజికవర్గం నుండి ఆర్థిక బలం, అంగబలం పుష్కలంగా ఉన్న నేత కోసం పరిశీలిస్తున్నారు. ఈ లక్షణాలు కలిగిన అభ్యర్థులు లభించని పక్షంలో కమ్మ సామాజికవర్గం నుంచి ధీటైన అభ్యర్థిని రంగంలోకి దించాలని పావులు కదుపుతున్నట్లు సమాచారం.

**ఉప్పొంగిన ఉత్సాహం క్షణంలో మటుమాయం**

ఆత్మకూరు మండలంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో ఆనం రామనారాయణరెడ్డి ని చూసి ఆనం వర్గీయుల్లో ఆనందం , ఉత్సాహం ఉరకలువేసింది. నేడు వెంకటగిరి అసెంబ్లీ బరిలో రాంనారాయణరెడ్డి నిలవనున్నారన్న సమాచారం ఆత్మకూరు ఆనంవర్గీయులను, అభిమానులను తీవ్ర స్థాయిలో నిరుత్సాహం నెలకొంది.

కార్యకర్తల్లో నెలకొన్న ఈ నిరుత్సాహాన్ని , నిర్లిప్తతతను టిడిపి అధిష్టానం ఏవిధంగా భర్తీ చేయగలదా అని రాజకీయ విశ్లేషకులు ఎదురుచూస్తున్నారు.

# సోమిరెడ్డికి టికెట్టులేదు...చంద్రబాబుకు భవిష్యత్తు లేదు



**ముత్తుకూరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో చేసిన అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగలేదని,మరళా జగరబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదాలతో మరళా ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.సోమిరెడ్డికి టికెట్టులేదని,బాబుకు భవిష్యత్తు లేదని తెలిపారు.ముత్తుకూరు మండలంలోని పైనాపురం, ముసునూరువారిపాలెం పలు అభివృద్ధి కార్యక్రమాలను పైనాపురం పంచాయతీలో 20.80లక్షలతో నిర్మించి ఉన్న వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను,వ్యవసాయశాఖ గోడంను, సిసిరోడ్డు, సైడుకాలువలు ఆయన ప్రారంభించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామసచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే తీసుకుని వచ్చామన్నారు. ఇచ్చిన ప్రతిమాటను నిలబెట్టుకుంటూ పరిపాలన సాగించే ప్రభుత్వం తమదన్నారు.ఇంటివద్దకే రేషన్,పెన్షన్ అందించే తరహాలో గడపవద్దకే అన్ని పథకాలు ఏర్పాటుచేసే విధంగా జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలతో కరీదైన మందులను ఇంటికి పంపిస్తున్న ప్రజల పక్షపాతి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.గత ప్రభుత్వానికి,ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించి తమకుటుంబంలో జరిగిన మంచిని గురించి ఆలోచన చేయలన్నారు.ఈ కుటుంబాలకు మంచి జరిగితేనే ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన అన్నారు.ప్రతిఇంటికి నేరుగా సంక్షేమ పథకాలు చేరవేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్నారు.పెండింగ్‌లో ఉన్న మత్స్యకారేతర ప్యాకేజీని 20పంచాయతీల్లో పంపిణీ చేయడం జరిగిందన్నారు.అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడిన సోమిరెడ్డి ఎలక్షన్ దగ్గర పడేకొద్దీ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు కోసం ముందుకు వస్తున్నారన్నారు.కంటైనర్ టర్మినల్ తరలిపోతుందని ఉద్యోగస్తులకు భయభ్రాంతులకు గురిచేశారన్నారు.ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని,కంటైనర్ టర్మినల్ తరలించేది లేదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన అన్నారు.జగన్మోహన్‌రెడ్డిని గద్దె దింపాలనే నెపంతో టిడిపి,జనసేన పొత్తులు పెట్టుకుంటూ చంద్రబాబు అధికారం కోసం తహతహలాడుతున్నారన్నారు. ఎంతమంది వైసీపీని ఏమి చేయలేరని,విజయధుమికి మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,ఎంపీపీ గండవరం సుగుణ,జడ్పిటిసి బందెల వెంకటరమణయ్య.మాజీ జడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్,నాయకులు మునుకూరు రవికుమార్‌రెడ్డి,సర్పంచ్‌లు మునుకూరు జనార్ధన్‌రెడ్డి,విజయ్,పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, రఘు, శివ, పట్టపునరసింహా, మునుకూరు సుధీర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ భవనం పునర్నిర్మాణం చేపట్టాలి



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి12, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని కొండాయపాలెం గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న బీసీభవన్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. 2020లో ప్రభుత్వం 5.4కోట్లు బీసీ భవనం నిర్మాణం కోసం కేటాచింది అయితే భవన నిర్మాణానికి పనులు వేగవంతం చేసి భవన నిర్మాణం పూర్తి చేయాలని పెనుశిల లక్ష్మీనరసింహ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అప్ప చెప్పడం జరిగింది.సదరు కంపెనీకి ఇప్పటి వరకు జరిగిని పని నిమిత్తం 84,78,247/- కాంట్రాక్టర్లకు చెల్లించడం జరిగింది.ఈ పైకం చెల్లించిన తర్వాత కాంట్రాక్టర్ ఈ భవన్ నిర్మాణాన్ని పూర్తిగా ఆపివేయడం జరిగింది.ఇప్పటికి 3సంవత్స రాలు పూర్తి అయినా భవన నిర్మాణాన్ని పట్టించు కునే వారే లేరు.ఈ భవన నిర్మాణ కార్యక్రమం అ ర్ధాంతరంగా ఆడిపోవడం వెనుక విచారణ జరిపించి బీసీభవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఈ రోజు స్పందన కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా యకసిరి ఫణిరాజు ఆధ్వర్యంలో కలెక్టర్‌ని కోరడం జరిగింది.బీసీ భవన నిర్మాణం ప్రారంభించిన ఎడల బిజెపి,ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ కా ర్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యు లు గిరికుమార్ గౌడ్,తిరుపతి ఇన్‌చార్జి కోసూరు సుధీర్,ప్రధాన కార్యదర్శి లింగాల రామకృష్ణ,గుంజి కృష్ణమారంకృష్ణతిరువీధి నారాయణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులకు సక్రమంగా హాజరుకాని హెచ్‌డబ్ల్యూఓలపై చర్యలు తీసుకోండి



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త** విధులకు సక్రమంగా హాజరుకాని హాస్టల్ వెల్ఫేర్ అఫీసర్లపై చర్యలు చేపట్టాలని,పిడిఎస్‌యే,డిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తిక్కన భవన్లో జరిగిన గ్రీవెన్స్‌డే లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఆత్మకూరు ఏబిసిడబ్ల్యూ ఓ పరిధిలోని బి.సి సంక్షేమ వసతిగృహ సంరక్షకులు కొందరు విధులకు సక్రమంగా హాజరు కావడంలేదని,తద్వారా విద్యార్థుల భవిష్యత్తు గుంటుపడుతోందని ఆరోపించారు.ప్రాణంగా కలువాయి,చెజర్ల, పొదలకూరు మండలం మహ్మదాపురం,హాస్టల్‌నందు వార్డెన్లు సమయపాలన పాటించడంలేదని,ఇక్కడ ఒక్కొక్క హెచ్‌డబ్ల్యూఓలకు పరిమితికి మించి ఇన్‌ఛార్జీల బాధ్యత ఉన్నందున ఇదే అదునుగా భావించి హెచ్‌డబ్ల్యూఓలు ఎప్పుడుపడితే అప్పుడు వసతి గృహాలకు వెళ్తున్నారని ఆరోపించారు.పనిచేసే చెటే నివాసాలు ఉండాలని ప్రభుత్వం నిబంధన ఉన్నప్పటికీ పట్టణప్రాంతాల్లో నివాసాలు ఉంటూ రాకపోకలు సాగించడం పట్ల విచారణ చేపట్టాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు.మార్చిలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగను న్నాయని,ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి నిరుపేద ఫలితాలు సాధించేగా వసతిగృహ సంరక్షకులు పనిచేయడంలేదని వారు ఆరోపించారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు లెనిన్, డిఎస్ఎఫ్‌జిల్లా అధ్యక్షులుచంద్ర,తరుణ్,అ శోక్,శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# బకాయిలపై దృష్టి సారించండి



**నెల్లూరు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త-వైద్యం** విద్యుత్ బకాయిల వసూళ్ళపై అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి సారించమని విద్యుత్‌శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్ ఆదేశించాడు. సోమవారం నగరంలోని విద్యుత్‌భవన్ ఆయన చాంబర్లో విజయన్ మాట్లాడుతూ వేసవికాలాన్ని సమీపిస్తోందని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ని అందించేందుకు అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు బిగించాలన్నాడు. పగటిపూట వీధిదీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలన్నాడు. విద్యుత్‌ని వృధా కాకుండా అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యతని ఆయన తెలిపాడు. విద్యుత్ కొనుగోలుకు మనసంస్థ ముందస్తు డబ్బులు చెల్లించితేనే మనకు కరంటు వస్తుందని, ప్రతిఒక్కరు దీనిని దృష్టిలో ఉంచుకుని బకాయిలు వసూళ్ళ వేగం పెంచాలని చెప్పాడు. ఎక్కడైనా స్థంభాలు వాలిపోయిఉంటే సరిచేయాలని పేర్కొన్నాడు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆయన అన్నాడు. ప్రభుత్వ, గ్రామ పంచాయతీల విద్యుత్‌బిల్లులపై వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియచేశాడు. మీటరింగ్, బిల్లింగ్, వసూళ్ళు, సరిదిద్దడం, కనెక్షన్లు ఇతర సర్వీసులు, ఫిర్యాదుల పరిష్కారంలో జాతీయస్థాయిలో మనదక్షిణ ప్రాంత విద్యుత్‌పంపిణీ సంస్థ ఏగ్రేడ్ సాధించడం చాలా శుభపరిణామమని, ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగులందరికీ విజయన్ శుభాకాంక్షలు తెలిపాడు.

## అతిథులకు ఘన సన్మానం



**బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** సత్యాన్వేషణ ధ్యాన యోగ కేంద్రంలో జరుగుతున్న రథసప్తమి వేడుకలలో భాగంగా సూర్యభగవానుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధ్యాన కేంద్రం గురువులు గుబ్బా లక్ష్మీనారాయణ పలువురు అతిథులు ఎం .వి . శేషయ్య, కాశీపాళెంలోని ఆర్యవైశ్య మహాలక్ష్మీమ్మ అమ్మవారి దేవస్థానం ప్రెసిడెంట్ బండారు వేణు, సోల్లేటి ప్రభాకర్, మాలేపాటి కొండయ్య, పైడా పెంచలస్వామి, తిరివీధి ప్రకాష్‌రావు, శివాలయం అర్చకులు సురేష్‌స్వామి, వాసవీ క్లబ్ అద్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, గోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్‌కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అడ్వకేట్ ఇన్నమూరి నరసింహరావు, యోగా మాష్టార్ వెంకురెడ్డిలను కూడా శాలువాలు కప్పి ఘనంగా ఆద్యాత్మిక వేత్త కృష్ణారెడ్డి, గుబ్బా లక్ష్మీనారాయణ సన్మానించారు. నిత్యయోగ సాధకులను కూడా పెద్దఎత్తున సన్మానించారు. ఈకార్యక్రమంలో ధ్యాన కేంద్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ప్రొఫెసర్ వరలక్ష్మీకి గుబ్బా లక్ష్మీనారాయణ దంపతులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ప్రొఫెసర్ వరలక్ష్మీ భక్తులకు ఉపదేశం ఇచ్చారు. నేను ఎవ్వరు అనే సత్యం తెలుసుకోవాలని ఆమె సూచించారు. నేను ఎవ్వరు అన్న సత్యం తెలుసుకోవాంటు ధ్యానం చేయాలని ప్రొఫెసర్ వరలక్ష్మీ తెలిపారు. నిత్యం ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడ్ని ప్రార్ధించాలని చెప్పారు.

## అవార్డు సాధించిన వివిఎస్‌యు అధ్యాపకురాలు



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కావలి విక్రమ సింహ విశ్వవిద్యాలయ కళాశాల జంతు శాస్త్ర విభాగం అధ్యాపకురాలు డాక్టర్ మీసాల సుశీల నావెల్ రీసెర్చ్ అకాడమి బెస్ట్ ఉమెన్ సైంటిస్ట్ అవార్డుకు ఎంపిక య్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు ఈ అవార్డును డాక్టర్ సుశీలకు అందజేశారు. 2023-24కు ఆమెకు బెస్ట్ ఉమెన్ సైంటిస్ట్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వి.శైలజ, డాక్టర్ బి.గోపికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక సైన్స్ దినోత్సవ వారోత్సవాలు



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కావలి రెడ్‌క్రాస్ భవనంలో జనవిజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ వారోత్సవాలను సోమవారం ఈ వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది ఫిబ్రవరి 28 సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ రోజు నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజ ప్రగతికి శాస్త్ర విజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉత్తమ పౌరసమాజాన్ని నిర్మాలించాలన్నారు. సమాజాన్ని శాస్త్రీయ విజ్ఞానం వైపు పయనింపజేసేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా మంగళవారం కావలి విశ్వోదయ బాలుర పాఠశాల ప్రాంగణంలో సైన్స్ జాత జరుగుతుందన్నారు. ఇది రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వైజ్ఞానిక బస్సు యాత్ర ఈ పాఠశాలకు వస్తుందన్నారు. కళా బృందాలు, శాస్త్రీయ రూపకాలు, నృత్యాలు, నాటికల ద్వారా ప్రజల్లో శాస్త్రీయ దృక్పదం అలవడేలా సాంస్కృతిక కార్యక్రమం వుంటుందన్నారు. ఈ సైన్స్ జాతాను విజయవంతం చేయాలన్నారు. జెవివి ఉపాధ్యక్షురాలు సి.శారద మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన వ్యాసరచన పోటీలో 20 పాఠశాలల నుండి దాదాపు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 13,14 తేదిలలో వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు జరుగుతాయన్నారు. అన్ని పాఠశాలలకు పోటీల వివరాలు పంపామన్నారు. ఆ వివరాల ప్రకారం సందేశాత్మక పాటల పోటీలు, నృత్య పోటీలు, 21వ తేది సైన్స్ ప్రదర్శన వుంటుందన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహాశిల్దార్ వెంకటస్వామి

**రాపూరు, ఫిబ్రవరి12ప్రభాతవార్త** రాపూరు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం రాపూరు తహశిల్దార్ బి.వెంకట స్వామి పరిశీలించారు. మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులతో కలసి తెగచర్ల, గరిమనపెంట, రామకూరు, గోనుపల్లి, నాగావారిపల్లిపోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాలలో వున్న వసతులను పరిశీలించారు. పంచాయితీ రాజ్ ఇంజనీర్‌వాసుతో కలసి జోరేపల్లి, జోరేపల్లి అక్కమాంబాపురం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతులపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబందించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి వసతులను పరిశీలించడం జరిగినట్లు తహశిల్దార్ వెంకటస్వామి తెలిపారు.

## ఉదయగిరి సికింధర్ ప్యాలెస్‌లో యాత్ర-2 సినిమా ఉచితం

**ఉదయగిరి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సికింధర్ ప్యాలెస్ సినిమాహాల్లో యాత్ర-2 సినిమాను ఉచితంగా వీక్షించే విధంగా వైయస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆయన తనయులు మేకపాటి అభినవ్‌రెడ్డి తగిన ఏర్పాటు చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయగిరి సికింధర్ ప్యాలెస్‌లో రోజుకు 4ఆటలతో బుధవారం వరకు ఉచితంగా సినిమా ప్రదర్శింపబడుతుందని, గ్రామాల నుండి ప్రతిఒక్కరూ వచ్చి యాత్ర2 సినిమాను వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి వైసీపీ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డితోపాటు మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఇత్తడిశ్రీను, ఉప్పుటూరిహరి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త నెల్లూరు సాఘీకసంక్షేమ హాస్టళ్ళ సంక్షోభంలో ఉన్నాయి, కాపాడండి జగనన్న అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ హరినారాయణన్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోతానని తెలిపారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ జిల్లాలో 70సంఘీక సంక్షేమ హాస్టళ్ళు, 12గిరిజన సంక్షేమ హాస్టళ్ళు ఉంటే అందులో వసతుల కరువై కనీసం నిద్రించడానికి దుప్పట్లు కూడా లేవని, ఇప్పటివరకు గ్లాసులు, ప్లేట్లు, ట్రంకుపెట్టెలు ఇవ్వలేదని తెలిపారు. బాలబాలికలకు ఇచ్చే కాస్మోటిక్ చార్జీలు తల్లుల అకౌంట్లో వేయడం వలన అకౌంట్లో సరైన డబ్బు నిల్వలేదని 100,150రూ బ్యాంక్ వారు దోచుకుంటున్నారని తెలిపారు. జగనన్న నాడు-నేడు పథకం ద్వారా సంక్షేమ హాస్టళ్ళకు 1000కోట్లు ఇస్తానని 1000పైసలు కూడా ఇవ్వలేదన్నారు. 5సంవత్సరాల నుండి ఒక తలుపు కానీ, కిటికీ కానీ పెట్టలేదన్నారు. బాలికల స్నానాల గదులు కూడా తలుపులు ఊడిపోయి హీనస్థితిలో ఉన్నాయన్నారు. దోమల బెడద వలన అనేకమంది హాస్టళ్ళు వదిలి వెళ్లిపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు బాబు, ఇండ్ల రమణ, చింతపండు శ్రీనివాసులు, సాదు ప్రసాద్, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

## మైనారిటీ నాయకుడు ముక్తియార్‌కు మాజీ ఎమ్మెల్యే పరమార్శ



రాపూరు, ఫిబ్రవరి12ప్రభాతవార్త ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనారిటీ ఉపాధ్యాక్షుడు షేక్ ముక్తియార్‌ను సోమవారం వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ పరమార్శించారు. రాపూరులోని ముక్తియార్ నివాసానికఇ వెల్లిన కురుగోండ్ల రామకృష్ణ ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోని ఆయనను పరమార్శించారు. ఈయన వెంట టిడిపి మండల పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌కొండ్లపూడి రాఘవ రెడ్డి, నాయకులు నువ్వుల శివరామకృష్ణ, ఏదోటి కోటేశ్వర రావు, డాక్టర్ గజరా వేణుగోపాల్, సంకల పాపయ్య, సాయి, గౌస్, మైనారిటీ ఉపాధ్యక్షుడు ఖాజామోహీద్దిన్ తదితరులున్నారు.

## రాపూరు పంచాయితీలో సమస్యలపై ప్రజల ఆగ్రహం



**రాపూరు, ఫిబ్రవరి 12ప్రభాతవార్త** రాపూరు పంచాయితీలో నెలకోని వున్న పరిస్థితులపై పంచాయితీ 6వ వార్డు సభ్యురాలు సయ్యద్ అప్సానా, మండల కో ఆప్షన్ సయ్యద్‌లు పెద్ద ఎత్తున ముస్లీం మైనారిటీలతో కలసి సోమవారం స్పందనలో అధికారులను నిలదీశారు. ప్రదానంగా 6వ వార్డులో సైడ్ డ్రైన్‌లు లేక మురికి నీటిలో నడవలేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తన వార్డులో డ్రైన్లు నిర్మాంచాలన్నారు. 2వ వార్డుకు సంబందించి విశ్రాంత ఉపాధ్యాయుడుఇబ్రహీం తమ వార్డులో వున్న ప్రాధమిక పాఠశాల పరిసర ప్రాంతంలో రోడ్లు సరిగా లేక, డ్రైన్‌లు లేక మురికి నీరు రోడ్డుపైకి వచ్చి విద్యార్దులు పాఠశాలకు వచ్చేందుకు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. దీంతో పాటుమంచినీరు సరపరా చేయు పైపులు సైతం మురికి కాలవలలో నీరు లీకై కలుషితమై అవి తాగిన వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే ఈ తాగునీటి పైపులు సరిచేసి అనారోగ్య సమస్యలుతలెత్తకుండా చేయడంతో పాటు కాలువలు నిర్మించాలన్నారు. కడియాల పాళెంలో విద్యుత్ సరఫరా సరిగా లేకతాము అనేక ఇబ్బందులు పడుతున్నామని, విద్యుత్ కోతలపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. తాము సుమారు 50 మందికి పైగా తమ సమస్యలను స్పందనలో తెలియ చేయడానికి వచ్తే ఇక్కడ అర్జీలు తీసుకునేందుకు సంబందిత శాఖల అదికారులు లేకపోవడం ఎమిటని వారు ప్రశ్నించారు.

## వైసిపిలోనుండి బిజెపి లోకి గిలకపాడు సర్పంచ్ అమర్‌నాథ్ రెడ్డి



**రాపూరు, ఫిబ్రవరి12ప్రభాతవార్త** రాపూరు మండలంలోని గిలకపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ కేతా అమర్‌నాథ్ రెడ్డి, సోమవారం అధికార వైయస్‌ఆర్‌సిపి నుండి భారతియ జనతా ఫార్టీలోకి మారారు. ఈ మేరకు ఆయన బారతీయ జనతా పార్టీరాష్ట ఆధ్యక్షురాలు దగ్గుబాటి పురందరీశ్వరీ సమక్షంలో వెంకటగిరి నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు ఆధ్వర్యంలో బిజేపి కండువా కప్పుకున్నారు. ఈయన తన మిత్రుడు వైయస్‌ఆర్‌సిపి రాష్ట ఆధికారప్రతినిధిగా వున్న డాక్టర్ ఏలూరు రామచంద్రా రెడ్డితో కలసి భారతాయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలోమాజీ యంఎల్‌సీ వాకాటి నారాయణ రెడ్డి, తిరుపతి జిల్లా బిజెపి ఆధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప గారు పలువురు బిజేపి ముఖ్య నేతలు వున్నారు.

## గ్రామాల్లో విస్తృతంగా బిజెపి నేతల ప్రచారం



**మర్రిపాడు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 'పల్లెకుపోదాం' కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండలంలోని నందవరం, డిసిపల్లి, చిన్నమాచనూరు గ్రామాల్లో సోమవారం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి. నియోజకవర కన్వీనర్ కంది మల్లిఖార్జున రెడ్డి లు ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్తలు వెళ్ళి గ్రామ ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ అదే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నసంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో వివరించి పార్టీ పటిష్టపరిచే విధంగా చేస్తున్నామని గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి వెచ్చించే నిధులు డైరెక్ట్‌గా కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని, రాబోయే ఎన్నికలో భారతీయ జనతాపార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం అదేవిధంగా ఈ దేశంలో అనేక క్రియాశీలమైన నిర్ణయాలు తీసుకొని నరేంద్రమోడిని గ్రామ గ్రామాన ప్రజలు ఎంతో అభిమానిస్తున్నారని మళ్ళీ కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు సద్దా రమేష్‌రెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె కాలంలో ఇచ్చిన హామీల జీవోలను విడుదల



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీల జీవోలను విడుదల చేయకపోతే మళ్లీ సమ్మె బాట పట్టాల్సి వస్తుందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంజి కిషోర్ హెచ్చరికలు చేశారు. సోమవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. ఎఐటియుసి జిందాబాద్ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లి అంకయ్య, పట్టణ అధ్యక్షులు ఎండ్లూరు ఆదినారాయణ, పట్టణ కార్యదర్శి తన్నీరు వెంకటేష్, ఉపాధ్యక్షులు మువ్వ రాజేష్, ఉపకార్యదర్శి ఏసుపోగు ప్రభావతి, ఆర్.వెంకటేశ్వర్లు, జి.రాజేష్, ఎండ్లూరు రవి, గుంజి అంకయ్య, తన్నీరు రమాదేవి, తన్నీరు పద్మ, కె.వేణు, వల్లపు లక్ష్మి, యూనియన్ సభ్యులు, మున్సిపల్ కార్మికులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## సబ్ హెల్త్ సెంటర్ తనిఖీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి పిహెచ్‌సి పరిధిలోని అల్లి మడుగు సబ్ హెల్త్ సెంటర్‌ని అడిషనల్ డియం అండ్‌హెచ్‌వో డాక్టర్ ఖాదర్‌వలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో అడల్ట్ డిసిజి వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల వయస్సు పైబడిన వారు, టిబి వ్యాధి,షుగర్ వ్యాధి కల్గినవారు, పోగతాగే వారు టిబి వ్యాక్సిన్ తీసుకుంటే టిబి రాకుండా పూర్తిగా అరికట్టవచ్చునన్నారు. దగ్గు, జ్వరం, ఆకలి మందగించిన వారు గళ్ళ పరీక్ష చేయించుకుని మందులు వాడితే పూర్తిగా నయమవుతుందన్నారు. ఆయన వెంట కావలి డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బ్రిజిత,కోవూరుపల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది వున్నారు.

## వీధి లైట్లు ప్రారంభం

**బిట్రగుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని అక్కరాజువారికండ్రికలో సోమవారం మాజీ సర్పంచ్ స్వర్గీయ బోగిరి మణెమ్మ జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు బోగిరి యోహాన్,బోగిరి ప్రభాకర్‌ల ఆర్థిక సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన 12 విద్యుత్ స్తంభాలు, ఎల్ఇడి లైట్లను కావలి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కోసం దాతలు ముందుకు రావడం ఎంతైనా అభినందనీయమన్నారు.రాగాల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోగిరి యోహాన్ కుటుంబ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ పరిణామమన్నారు. దాతలు సహకరించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## గణేశ్వరపురంలో ఉచిత వైద్య శిబిరం



వరికుం**టపాడు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ఉన్న ప్రతిఒక్కరి ఆరోగ్యానికి తన వంతు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కాకర్ల టస్ట్ ఛైర్మన్ కాకర్ల సురేష్ చేపట్టిన సంజీవని ఆరోగ్య రథం ద్వారా సోమవారం మండలంలోని గణేశ్వరపురం గ్రామంలో గ్రామస్తులకు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ శిభిరంలో గ్రామంలోని 124 మంది వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను అందజేశారు.అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రతి నిత్యం ప్రజలకు ఉచిత వైద్యసేవలను అందిస్తు సామాన్యుల మదిలో సుస్థిర స్థానాన్ని సాధించుకుంటున్నారు కాకర్ల ట్రస్ట్ ఛైర్మన్ కాకర్ల సురేష్..వారి చేస్తున్న సేవలకు ప్రజలు అభినందనలతో ముంచేత్తుతున్నారు.గణేశ్వరపురం గ్రామస్తులు సైతం కాకర్ల సురేష్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమములో ట్రస్ట్ సభ్యులు,వైద్య బృందం పాల్గొన్నారు.

## నేడు ఉపాధి హామి ప్రజా వేదిక


**వరికుంటపాడు,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త** : జాతీయ ఉపాధి హామి పధకం 2022-23 ఆర్థిక సంవత్సరంకు సంబందించి సామాజిక తనిఖీ బృందం చేపట్టిన తనిఖీ కు పూర్తి అయ్యింది.అందులో భాగంగా మంగళవారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి ప్రజా వేదిక ను నిర్వహించ నున్నట్లు ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి తెలిపారు.ఈ కార్యక్రమానికి  ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన జరుగుతుందని,ప్రొసిడింగ్ అధికారిగా డ్వామా పిడి హాజరుకానున్నరాని తెలిపారు.కాబట్టి 24 గ్రామ పంచాయతీ ల సర్పంచ్‌లు.మండల ప్రజా ప్రతినిధులు ,క్షేత్ర సహాయకులు తప్పక పాల్గొనాలనీ ఆమె కొరారు.

## జెడ్పి నిధులతో వాటర్ ప్లాంట్ మంజూరు



**వరికుంటపాడు,ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ నిధులతో వరికుంటపాడు గ్రామంలోని జంగంరెడ్డిపల్లి గ్రామానికి మంజూరైన నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం సోమవారం ఆర్‌డబ్యూఎస్ డిఈఈ లక్షణ్ నాయక్ ,మండల జెసిఎస్ కన్వీనర్ బోడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి,మండల బిసి సెల్ అధ్యక్షలు పోలుబోయిన మల్లికార్జున లు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 5 లక్షల రూపాయల జెడ్పి నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరైందని ,ఆ ప్లాంట్ నిర్మాణాన్ని త్వరితిగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమములో స్థానిక వైకాపా నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం కావాలని డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ అన్నారు. కోవూరులోని 3వ సచివాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు ప్రారంభించిన లబ్దిదారులకు సంబంధిత గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాగుతుందని, ఇందుకు సంబంధిత లబ్దిదారులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం చేపడుతున్న ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి రమేష్, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులురెడ్డి , తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏసీడీపీవో అరుణ అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం ప్రాజెక్టు పరిధిలోని కోవూరు , కొడవలూరు, విడవలూరు, బుచ్చి మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల విద్యార్థి యొక్క ఎత్తు, బరువు క్రమం తప్పకుండా చూసి యాప్ నందు , పోషణ ట్రాకర్ నందు తప్పక నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యను తప్పనిసరిగా అందించాలన్నారు. రికార్డు, రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ సమీక్షలో ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల సూపర్‌వైజర్లు రాధిక, ఉమా, ప్రసన్నలక్ష్మి, ప్రమీలా, నిర్మల, పద్మావతి, సుమిత్ర, నాగభూషణమ్మ, రమణి, తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో ముందుకు సాగాలి



**కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** గ్రామాల్లోని ఆర్‌బీకేలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు సచివాలయాల్లోని గ్రామ రెవెన్యూ అధికారులు రైతులకు సంబంధించిన విషయాల్లో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని ఏఎస్‌వో చంద్రశేఖర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులు వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామ వ్యవసాయ సహాయకులు వారి వారి పరిధిలో ఎంత మేర సాగు చేసింది.. ఎంత మంది ఈకేవైసీ చేయించుకున్నారు.. ఎంతమంది రైతులు ఈ క్రాప్ చేసుకున్నారు అనే వివరాలను తప్పనిసరిగా వారి హ్యాండ్ బుక్‌లో నమోదు చేసుకుని ఉండాలన్నారు. ఎంత విస్తీర్ణంలో సాగు చేసి ఉంది.. ఎప్పుడు కోతకు వస్తుంది అనే విషయాలను కూడా వారు తప్పక నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హత కలిగిన రైతులందరికీ అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

## ఈక్రాప్ , ఈకేవైసీ నమోదుకు రైతులు సహకరించాలి



**కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** : కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన రైతులు ఈ క్రాప్, ఈ కేవైసీ నమోదుకు పూర్తిస్థాయిలో సహకరించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 54,800 ఎకరాలు ఈక్రాప్ నమోదు చేయాల్సి ఉండగా.. సోమవారం నాటికి 51,793 ఎకరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈకేవైసీ 13423 రైతులకు గానూ సోమవారం నాటికి 4179 రైతులకు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 15వ తేది లోగా ఈకేవైసీ , ఈ క్రాప్ లక్ష్యాలను నూరుశాతం పూర్తిచేసేలా గ్రామ వ్యవసాయ సహాయకులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం సంభవిస్తే ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలనర పంట నష్టం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.

## జొన్నవాడ దేవస్థాన ధర్మకర్తగా గాజుల సుజని



కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : జిల్లాలో ప్రసిద్ధి పొందిన శ్రీ జొన్నవాడ కామాక్షితాయి పాలక మండలి ధర్మకర్తగా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గాజుల సుజని ని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎంపిక చేశారు. గాజుల సుజని భర్త మల్లికార్జునరావు ప్రస్తుతం వైసీపీ మండల సేవాదళ్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తనను దేవస్థానం ధర్మకర్తగా నియమించిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి,మండలపార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డికిఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## గుండ్రా సతీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముక్కు



**నెల్లూరు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త-వైద్యం** భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ ముఖ్యసలహాదారు, డీఆర్‌డీఓ మాజీచైర్మన్ గుండ్రా సతీష్‌రెడ్డిని, భారతీయ జనతాపార్టీ ఓబీసీమోర్చా జోనల్ ఇన్‌చార్జ్ ముక్కు రాధాకృష్ణగౌడ్ సోమవారం నగరంలోని టక్కేమిట్టలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాని అందచేసి సత్కరించాడు. అనంతరం కేంద్రప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ ద్వారా నెల్లూరు జిల్లాలో అభివృద్ధి పనులు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని సతీష్‌రెడ్డిని రాధాకృష్ణగౌడ్ కోరాడు. రాష్ట్రంలో నిరుద్యోగులు పెరిగిపోయారని, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరాడు. విద్యార్థి దశనుండి నేడు కేంద్ర మంత్రిత్వరక్షణ శాఖకు వెళ్ళిన ఆయన, నేటి యువతకు సతీష్‌రెడ్డి ఆదర్శనీయుడనన్నాడు.

## సంక్షేమ ఫలాలను అందుకోండి




**నెల్లూరు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త-వైద్యం** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్క పౌరుడు వినియోగించుకోవాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మోర్చాల అధ్యక్షుడు పుట్టేటి సురేంద్రరెడ్డి పేర్కొన్నాడు. సోమవారం నగరంలోని బీసీకేసీ కళ్యాణమండప ఆవరణలో భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు చేపడుతున్న వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని సురేంద్రరెడ్డి నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం కూడా, కేంద్ర నిధులతోనే అని తెలిపాడు. కేంద్రం నేరుగా అందించే అయుష్మాన్ భారత్ పథకంలో ప్రతి భారతీయుడు నమోదు చేసుకోవాలని, తద్వారా రూ.5లక్షల వరకు ఆరోగ్యరక్ష ఉంటుందన్నాడు. గ్రామ, సచివాలయ సిబ్బంది ఈ పథకాన్ని ఆశించిన మేర ప్రజలకు అందించడంలో విఫలమైందన్నాడు. సామాజిక పింఛన్లు వృద్ధులకు రూ.3వేలు ఇస్తున్నట్లు చెప్పుకునే రాష్ట్రం, అందులో ఇస్తున్న 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు కూడా చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు. విశ్వకర్మ యోజన పథకాన్ని చేతివృత్తులదారందరూ వినియోగించుకుని లబ్ధిపొందాలని సూచించాడు. ఆసరా పథకం పేరుతో ఇస్తున్న రూ.10వేలు కేంద్ర పథకమేనని ఆయన వివరించాడు. ఈ కార్యక్రమంలో లీడ్‌బ్యాంక్ కోఆర్డినేటర్ రవిశంకర్, నోడల్ అధికారి ప్రదీప్‌కుమార్, బీజేపీ జిల్లా నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి, మింగా కిరణ్‌కుమార్, హరికుమార్, శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో విద్యార్ధులకు సకల సదుపాయాలు



**ఉదయగిరి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల డీన్ టి.గోపికృష్ణ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కొన్ని చానల్లో వ్యవసాయ కళాశాల విద్యార్థులు కలుషిత ఆహారం వలన అనారోగ్యానికి గురైయ్యా రని ,వారిలో కొందరికీ సీరియస్‌గా ఉందని,కచ్చితమైన సమాచారం లేకుండా వార్తను ప్రచురితం చేశారని,ఇది చాలా దురదృష్టకరమన్నారు.స్థానిక తహశీల్దార్ నెహ్రూబాబు ఆధ్వర్యంలో వైద్యాధికారులు కళాశాలలోని వంటశాల,హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థులు నుండి పూర్తి వివ రాలు సేకరించారని,విద్యార్థులు ఎక్కడైతే చికిత్స తీసుకున్నారు అని ప్రచారం చేసిన ప్రభుత్వ ఆసుపత్రి నుం డి అన్నిరకాల డాక్యుమెంట్స్ తెప్పించామని,కానీ అలాంటిదేమీలేదని కమిటీ నిర్ధారించిందని తెలిపారు.సరైన సమాచారం లేకుండా సమాచార లోపంతో వార్తలు ప్రచురించడం దురదృష్టకరమని,పాత్రికేయమిత్రులు ఇలాంటి వార్తలు ప్రచురించేముందు కచ్చితమైన సమాచారం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అంతే కాకుండా కళాశాలలో అందిస్తున్న తాగునీరు శుభ్రంగా లేవని,అందులో ఎక్కువశాతం ఫ్లోరైడ్ ఉందని ప్రచరణ చేశారని,అదికూడా వాస్తవానికి సత్యదూరమని ఆయన తెలియజేశారు.ఇలాంటి కార్యక్రమాల వలన కళాశాల సిబ్బందితోపాటు విద్యార్థులు కూడా అసౌకర్యాన్ని కల్పిస్తాయని పాత్రికేయమిత్రులు గుర్తించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటిని విడుదల చేసి రైతుల్ని ఆదుకోవాలి



**కావలి రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కావలి కాలువ కింద వున్న రైతుల పంట పొలాలకు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతుల్ని ఆదుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి డిమాండ్ చేశారు. సంగం వద్ద కావలి కాలువకు 800 క్యూసెక్కుల సాగునీరు అందించి కావలి, బోగోలు, జలదంకి మండలాలకు సాగునీరు విడుదల చేసి పంటలు ఎండిపోకుండా కాపాడాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం టి.మాల్యాద్రి మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సోమశిల అధికారులు, తదితర అధికారులు కావలి కాలువకు ప్రస్తుతం సాగు నీరు విడుదల చేసే నీటితో అయితే కావలి, బోగోలు, జలదంకి మండలాల చెరువుల కింద వున్న వరిపైర్లు ఎండిపోతాయని కావున సంగం బ్యారేజి వద్ద 800 క్యూసెక్కుల నీరు కావలి కాలువకు వెంటనే విడుదల చేయాలని కోరారు. చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్నారు. కావలి కాలువ మీద వున్న మోటార్లు 10 రోజులలో 5 రోజులు ఆపి కరెంటు కూడా ఆపి ఆ రకంగా కావలి కాలువ చివరి వరకు వున్న చెరువుల కింద నిలువ మీద వున్న పైర్లను తక్షణమే కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేముల సీతారామయ్య, గడ్డం మాల్యాద్రి, రావి మాల్యాద్రి, కె.జాన్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ సయ్యద్ మౌలానాకు నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** రక్తదాన ప్రేరేపికులు షేక్ సయ్యద్ మౌలానా (ప్రభుత్వ ఖాజి) మృతదేహానికి టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి నివాళులర్పించారు. సోమవారం కసాయి వీధిలోని ఆయన నివాసానికి కావ్య వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కావ్య వెంట టిడిపి నేతలు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాయమాటలు నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరు



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాయమాటలు నమ్మే స్థితిలో కావలి నియోజకవర్గ ప్రజలు లేరని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామానికి చెందిన పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరారు. కావలి కావ్య నివాసంలో వైసిపి నుండి వచ్చిన వారికి సోమవారం టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముక్కు గోపాల్ ఆధ్వర్యంలో రుద్రకోటకు చెందిన పురిమెట్ల సింహాద్రి, ఎలిచేటి సుధాకర్, ధన్యాసి ఏడుకొండల ప్రసాద్, ధన్యాసి జనార్ధన్‌రావు, ముక్కు దాసు, ముక్కు లక్ష్మయ్య తదితర నేతలు వైసిపి పార్టీకి గుడ్‌బై చెప్పి టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిపై వున్న వ్యతిరేకత, ఆయన దోపిడీ, అవినీతి అరాచకాలకు ప్రజలు క్షమించే పరిస్థితులలో లేరన్నారు. తనపై వున్న నమ్మకంతో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. టిడిపి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పాలనలో కావలి నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కావ్యను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

**కొత్తసత్రం, పెదపట్టపుపాళెం, చెన్నాయపాళెం గ్రామస్తుల అభినందనలు...** కావలి రూరల్ మండలంలోని కొత్తసత్రం, పెదపట్టపుపాళెం, చెన్నాయపాళెం గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి కావ్య కృష్ణారెడ్డిని గజమాలలు, పూలమాలలు, దుశ్శాలువాలతో ముంచెత్తి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. మన ప్రాంతంలో పరిశ్రమలు రావాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దామవరం ఎయిర్‌పోర్టుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంతగానో కృషి చేశారన్నారు. చంద్రబాబు బాబు ష్యూరిటీ...భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డు వేయలేని దుస్థితిలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వున్నారన్నారు. ఎమ్మెల్యే అక్రమాలపై ప్రతి ఒక్కరు యుద్ధం ప్రకటించే సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి కార్యకర్త ఒక నెల రోజులు కష్టపడితే విజయం సాధిస్తామన్నారు. ప్రతి నిత్యం తనను ఆశీర్వదించేందుకు వందలాది మంది తరలిరావడం ఎంతో ఆనందంగా వుందన్నారు. అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తానన్నారు. కావలి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేయడమే మనందరి ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి సభ్యులు రమణ, చిట్టి, పెంచలయ్య, ప్రసాద్, ఏడుకొండలు, నరసింహా, రామకృష్ణ, తాతయ్య, శ్రీను, రమణయ్య యానాదయ్య, ఇజ్రాయిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**పూలదొరువు గ్రామస్తులు టిడిపిలో చేరిక....** రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ పూలదొరువు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వైసిపిని వీడి సోమవారం టిడిపిలో చేరారు. కావ్య నివాసానికి వారంతా తరలివచ్చారు. టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో భారీగా టిడిపిలో చేరారు. వారందరికి టిడిపి కండువలు కప్పి కావ్య కృష్ణారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కుటుంబాల కుటుంబాలు చంద్రబాబును నమ్మి తనపై వున్న అభిమానంతో టిడిపిలో చేరడం ఎంతో ఆనందంగా వుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈవో



**ఉదయగిరి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని వెంకట రావుపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను ఎంఈవో షేక్.మస్తాన్ వలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులు పరిశీ లిం చిన ఆయన రాబోయే పరీక్షల్లో వి ద్యార్ధులు అధికశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా వారిని తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్ధులకు అందించే భోజన వసుతలను అందించిన ఆయన నాణ్యమైన భోజనం అందించే విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా విద్యార్ధులకు అందించే మెనూలో పౌష్టికాహారం అందించాలని వారికి సూచించారు.విద్యార్ధులతో కాసేసు ముచ్చటించినఆయన వారితోకలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు.ఉపాధ్యాయులు,విద్యార్ధులు పాల్గొన్నారు.

## బుచ్చి మండలానికి 512 కోట్లు ఇచ్చాం

- ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** నాలుగున్నార సంవత్సరంలో 2 లక్షాల75 వేల కోట్లు సంక్షేమపథకాలకు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని వి.జి పంక్షన్ హాల్‌లో జరిగిన వైసిపి నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీకి 155 కోట్లా 12 లక్షలు సంక్షేమపథకాలకు ఇచ్చాం. బుచ్చిరూరల్ మండలంలో 197 కోట్లా పది లక్షలు ఇచ్చాం. బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీకి ,రూరల్‌కి మొత్తానికి అభివృద్ధి ,సంక్షేమ పథకాలకు సంబందించి ప్రత్యక్ష,పరోక్ష పద్దతిలో 5వందల14 కోట్లా 19 లక్షలు 4 సంవత్సరాల 9 నెలలో వేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త రెండు నెలలు ఎన్నికల సమయంలో కష్టపడాలని ఆయన సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో గోవర్ధన్‌రెడ్డి, పుట్టా సుబ్రమణ్యంనాయుడు వచ్చిన తరువాత మనకు ఎంతో బలం వచ్చిందని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో నాయకులు,కార్యకర్తలు సంపాదించుకున్నది ఏమి లేదని అందరు నష్టపోయారని ఆ విషయం జగన్‌మోహన్‌రెడ్డికి కూడా తెలుసునని అన్నారు. మనం దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలను చూడాలని మరోసారి తప్పకుండా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. భగవత్‌గీతలో కొన్ని నీతి వాఖ్యాలు ఉన్నాయని సహాయం చేసిన వారిని పతనం చేయాలనుకుంటే వారే పతనం అయిపోతారని ఆయన ప్రత్యక్షంగా ఒక నాయకుడ్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఆనాయకుడు విలేఖర్ల సమావేశాలు పెట్టి మాట్లాడిని మీరు దానికి ఖండన ఇవ్వదని అన్నారు. భగవంతుడే అటువంటివారికి శిక్ష వేస్తాడని అన్నారు. నేను నష్టపోవాలని ,ఓడిపోవాలని 15 రోజుల నుండి ప్రయత్నిస్తారని విమర్శించారు. కార్యకర్తలు,నాయకులు,వాలింటర్లు అండగా ఉండగా నన్ను ఎవ్వరు ఏమి చేయలేరని అన్నారు. మీ అందరి ఆశీర్వదాం నాకు కావాలని ఆయన కోరారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీస్సులతో బుచ్చి బైపాస్‌రోడ్డు, సంగం నుండి 85 కోట్లతో త్రాగునీటి ప్రాజక్టు,అనేక వార్డులలో డ్రైన్‌లు,సిమెంట్‌రోడ్డులు వేస్తు ముందుకు వెళుతుంటే టి అంగళ్ళ వద్ద కూర్చుని విమర్శలు చేస్తుంటే చాలా బాదగా ఉందని అన్నారు. వాళ్లకు కళ్ళు కనబడడం లేదా ! అని ఆమె ప్రశ్నించారు. ప్రజలందరు మరలా జగనన్నే కావాలని కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. వారం రోజులలో బైపాస్‌రోడ్డు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాయకులు,కార్యకర్తలు చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే పక్కన బెట్టి రానున్న ఎన్నికలలో ప్రసన్నను గెలిపించుకోవాలని ఆమె కోరారు. అనంతరం టౌన్ అద్యక్షులు సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,చెర్లో సతీష్‌రెడ్డి మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పనిచేసే ఎమ్మెల్యే అని ఆయన తెచ్చిన విధంగా ఎవ్వరు నిధులు తీసుకొని రాలేరని అన్నారు. దాతృత్వానికి నిర్వచనం మన ఎమ్మెల్యే అని ప్రశంసించారు. చివరగా డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎల్‌డిఎ చైర్మన్ గోల్లపల్లి విజయ్‌కుమార్ రానున్న ఎన్నికలు ఎంత ప్రణాళిక బద్దంగా చేయాలో నాయకులకు ,కార్యకర్తలకు దిశానిర్ద్ేశం చేశారు. ఈకార్యక్రమంలో డిఎల్‌డిఎ చైర్మన్ గోల్లపల్లి విజయ్‌కుమార్, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి , ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి టంగుటూరు మల్లికార్జునరెడ్డి,చెర్లో సతీష్‌రెడ్డి, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష, టౌన్ గౌరవాద్యక్షులు ఇన్నమూరి నరసింహరావు ,కౌన్సిలర్లు షేక్ షాహుల్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ .షకిలాబేగం, యానాదిరెడ్డి,కంతా అనంతమ్మ, శ్రీదేవి, బెళ్ళం మల్లారెడ్డి, పఠాన్ నస్రీన్, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, రాచూరు సత్యనారాయణ, షేక్ .రహమత్, మైనార్టీనాయకులు పఠాన్ మహబూభాషా,కాగులుపాడు నాయకులు నాగసుబ్బారెడ్డి,డాక్టర్ అల్లాబక్ష, బాలశంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చల్లాయపాళెం వెంకయ్య,శేషయ్య, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,జొన్నవాడ నాయకులు మండల ఉపాధ్యాక్షులు బాలకృష్ణా, మురళీ,సాగర్, మండలం నుండి వచ్చిన పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## వైసిపి తీర్థం పుచ్చుకున్నవారిని పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే




**బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 18 వ వార్డులో కౌన్సిలర్ మోర్ల జయంతి, మోర్ల భరత్ ఆద్వర్యంలో సుమారు 60 మంది టిడిపి నుండి వైసిపిలోకి వచ్చినట్లు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రకటించారు. వారిని కండువాకప్పి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. వైసిపిలో వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్దానం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో డిఎల్‌డిఎ చైర్మన్ గోల్లపల్లి విజయ్‌కుమార్, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ జొన్నవాడ దేవస్దానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి , ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి టంగుటూరు మల్లికార్జునరెడ్డి,చెర్లో సతీష్‌రెడ్డి, మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష, టౌన్ గౌరవాద్యక్షులు ఇన్నమూరి నరసింహరావు , కోడూరు మదుసూదన్‌రెడ్డి కౌన్సిలర్లు షేక్ షాహుల్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ .షకిలాబేగం, యానాదిరెడ్డి,కంతా అనంతమ్మ, శ్రీదేవి, బెళ్ళం మల్లారెడ్డి, పఠాన్ నస్రీన్, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, రాచూరు సత్యనారాయణ, షేక్ .రహమత్, మైనార్టీనాయకులు పఠాన్ మహబూభా షా,కాగులుపాడు నాయకులు నాగసుబ్బారెడ్డి,డాక్టర్ అల్లాబక్ష, బాలశంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చల్లాయపాళెం వెంకయ్య,శేషయ్య, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,జొన్నవాడ నాయకులు మండల ఉపాధ్యాక్షులు బాలకృష్ణా, మురళీ,సాగర్, మండలం నుండి వచ్చిన పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## కోవూరు ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్

**కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పెద్ద పెద్ద కార్పొరేట్ వైద్యశాలలో చేయవలసిన ఆపరేషన్‌ను ఆరోగ్యశ్రీ కార్డుతో ఉచితంగా చేసి సం బంధిత వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ శభాష్ అనిపించుకున్న సంఘటన స్థానిక కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది. కోవూరుకు చెందిన 31 సంవ త్సరాల వివాహిత 3 సంవత్సరాల క్రితం ట్యుబెక్టమీ ఆపరేషన్ చేయించుకుంది. ఈ నేప థ్యంలో ఆ వివాహితకు ఇన్సిసినాల్ హెర్నియో సోకింది. వాస్తవంగా ఈ ఆపరేషన్‌ను కేవలం కార్పొరేట్ వైద్యశాలలో మాత్రమే చేయడం జరుగుతుంది. అటువంటి అరుదైన ఆపరేషన్‌ను ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఈ హెర్నియో ఆపరేషన్ చేసి సహచర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మన్ననలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం కోవూరు ఆస్పత్రిలో అన్ని రంగాలకు సంబంధించి మంచి ప్రావీణ్యం కలిగిన వైద్యులు ఉన్నారని, ఇప్పటికే జిల్లాలోని అన్ని సామాజిక కేంద్రాల్లో కల్లా సేవల్లో ప్రథమ స్థానంలో ఉండడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఐదవ స్థానంలో కొనసాగుతుందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలోని సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి హెర్నియో ఆపరేషన్‌లు అరుదుగా వస్తాయని, కార్పొరేట్ వైద్యశాలలో ఖర్చుతో కూడిన ఆపరేషన్ అని తమ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్‌ను దిగ్విజయంగా నిర్వహించడడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ చేయించుకున్న మహిళ కుటుంబ సభ్యులు డాక్టర్‌కు ప్రత్యేకంగా చేతులు జోడించి అభినందించారు.

## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఎమ్మెల్యే ఔదార్యం



**బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గ్రామంలోని హరిజనవాడలో తండ్రిని కోల్పోయిన పిల్లల పట్ల కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వారి భవిష్యత్తుకోసం కోరిక అనూషా పేరుతో 20 వేలు,కోరిక అద్విక్ పేరుతో 20 వేల రూపాయాలను తన తండ్రి దివంగతనేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా పిక్సిడ్ డిపాజిట్ చేయించి ఇచ్చారు. డిపాజిట్ పత్రాలను వారికి అందించారు. మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, దామరమడుగు పార్టీ అద్యక్షులు యాట ప్రదీప్, సచివాలయం కన్వీనర్ పాలిచర్ల రాజారెడ్డి, చంద్రమౌళి పాల్గోన్నారు.

## ఒక్క పరిశ్రమని స్థాపించని సీఎం జగన్



**నెల్లూరు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో ఒక్క పరిశ్రమని కూడా స్థాపించలేని ముఖ్యమంత్రి ఏవరైనా చరిత్రలో ఉన్నారంటే అది ఒక్క జగన్‌మోహన్‌రెడ్డేనని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆరోపించాడు. సోమవారం నగరంలోని 7వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క పరిశ్రమను తీసుకురావడం, స్థాపించడం జరగలేదన్నాడు. పరిశ్రమలు రాకపోవడంతో రాష్ట్రంలో యువత నిరుద్యోగులుగా మారిపోయారన్నాడు. బీటెక్, ఎంటెక్‌లు చదివిన యువత అధికంగా ఉన్నారన్నాడు. అందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో అభివృద్ధి లేదన్నాడు. పరిశ్రమలు రావాలన్నా, వ్యాపారస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోవాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నాడు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు సున్నా అన్ని ఆయన మండిపడ్డాడు. జగన్ విజన్‌లేని నాయకుడని విమర్శించాడు. రానున్న సార్వత్రిక 2024ఎన్నికల్లో టీడీపీఅధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు సీఎం అవుతానే యువతకు అండగా నిలుస్తామన్నాడు.

## కుట్రలతో గెలుపాపలేరు



**నెల్లూరు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని, దాంతో నారాయణపై ఎన్నో కుట్రలు చేస్తున్నారని ఎన్నిచేసినా ఆయన గెలుపాపలేరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఖరాఖండిగా చెప్పాడు. సోమవారం నగరంలోని 11వ డివిజనులోని ఆ డివిజను ఇన్‌చార్జ్ గొడ్డేటి నాగేంద్ర చేపట్టిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ గెలవకుండా ఉండేందుకు అనేకరకాలుగా చీప్‌ట్రిక్స్‌ని ప్లేచేస్తున్నారని విమర్శించాడు. వచ్చే ఎన్నికల్లో పొంగూరు నారాయణ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నాడు. రాజకీయ కోణంలోనే నారాయణ మెడికల్ కాలేజీపై ప్రభుత్వం దాడులు చేసిందని కోటంరెడ్డి ఆరోపించాడు. నగరం టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నాడు. నగరాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు నారాయణ కంకణం కట్టుకున్నాడన్నాడు. దానిని దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో సైకిల్‌గుర్తుపై ఓటువేసి నారాయణను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేణు, చికోలు నారాయణ, సునీల్‌రెడ్డి, పురం రాంకీ, మొహిద్, రాజి తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అరాచకాలకు చెరమగీతం పాడదాం




**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి దోపిడీ, అవినీతి అరాచకాలకు చెరమగీతం పాడదామని, కావలిలో ప్రశాంత వాతావరణాన్ని కల్పిద్దామని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం బిజెవైయం మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో నాయకు లు టిడిపిలో చేరారు. కావలి పట్టణం ఐదులాంతర్ల సెంటర్ నుండి విష్ణుతేజరెడ్డి భారీ బైక్ ర్యాలీ చేపట్టి ముసునూరులోని కావ్య నివాసానికి చేరుకున్నారు. వారందరికి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేజర్ల స్వప్న, పొన్నగంటి బాలాజీ, షేక్ మస్తాన్‌వలి, షేక్ నాజర్, కడిమిళ్లా నిఖిల్ సాయి, సూరగాని కళ్యాణ్‌రామ్, ప్రశాంత్, శెట్టిపల్లి వెంకట రమణయ్య, సుధాకర్ తదితరులకు టిడిపి కండువలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. ప్రశాంతమైన కావలిలో బెదిరింపులు, దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఎమ్మెల్యే అవినీతి అరాచకపాలనకు చరమగీతం పాడుదామన్నారు. టిడిపి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కావ్య తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కార్యకర్తలకు అండగా వుంటానన్నారు. కావలిని గంజాయి కేంద్రంగా తయారు చేసిన ఘనత ఎమ్మెల్యేదేనన్నారు. యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా వుందన్నారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. కావలిలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి టిడిపి జెండాను ఎగురవేయాలన్నారు. కావ్య కృష్ణారెడ్డిని, విష్ణుతేజరెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఉప్పాల వెంకయ్య, ఎంపిటిసి శ్రీను, సర్వాయపాళెం నాయకులు వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మర పర్యటనలో ఎమ్మెల్యే



**ఆత్మకూరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ఏఎ స్పేట మండలం హసనాపురం నుండి ప్రారంభమైన విజయీ భవ యాత్రను ప్రతి మండలంలో ప్రతి పంచాయ తీల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. విజయీ భవ యాత్రలో ప్రజలు గత 5సంవత్సరాలుగా ము ఖ్యమంత్రి జగనన్న అందచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో పా టు శాసనసభ్యునిగా తాము చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ముఖ్య మంత్రి ఇప్పటి వరకు ప్రజలకు అందించిన ఆర్థికాభివృద్ధి , సంక్షేమ పథకాలతో పాటు గ్రామంలో జిల్లా కలెక్టర్‌తో మాటాల్డఇ పరిష్కరించిన రెవెన్యూ సమస్యలు , జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారి వివరాలు , సిఎం సహాయనిధి, గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ఇలా అన్నింటిని ఒక ఫ్లెక్స్‌బోర్డులో ఏర్పాటు చసి సచివాలయం వద్ద ప్రజల సమక్షంలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి ఆవిష్కు_న్నా రు. భవిష్యత్తులో ఆ గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల వివరాలతోపాటు ప్రజల కోరిక మౌళిక సదు పాయల కల్పనకు సంబంధియచి బోర్డులు ఏర్పాటు చేసి రాబోయే రోజుల్లో మీ గ్రామాలకు ఈ పనులు నిర్వహిస్తున్నా మన్నారు. దీంతో తమ గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి సాదర స్వాగతం పలికేం దుకు అవసరమైన ఏర్పాట్లన్నీ సిద్ధం చేసుకుంటూ బైక్‌ర్యాలీఉ, కోలాట నృత్యాలు డప్పు వాయిద్యాలతో స్వాగత కార్యక్రమాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు ప్రజలతో ముఖాముఖి నిర్వహణ ఇలా కార్యక్ర మాలను నిర్వహిస్తూ ప్రజలందరి ఆశీర్వాదం ఎమ్మెల్యే మేకపాటికి పుష్కలంగా లభించేలా చేస్తున్నారు. మంగళవారం నుండి మేకపాటి విజయీభవ యాత్ర పలు మండలాల్లో జరగనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తెలిపారు. 13న మం డల కేంద్రమైన మర్రిపాడులో సాయంత్రం 4గంటల నుంచి విజ యీభవ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న అనంతసాగరం, 15న ఆదూరుపల్లి, 16న ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు, 17న అనంతసాగరం మండలం శంకరనగరం, రేవూరు, 18న ఏఎ స్పేట మండలం అక్బరాబాద్, గుంపర్లపాడు, 19న సంగం మండలం తలుపూరుపాడు, కొరిమెర, 20న చేజర్లమండలం పాడేరులో విజయీభవ యాత్రను నర్వహించనున్నట్లు తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు బీద సమక్షంలో పలువురు వైసిపిలో చేరిక



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు,కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు సమక్షంలో సోమవారం కావలిలో పలువురు టిడిపిని వీడి వైసిపి పార్టీలో చేరారు. వారందరికి వైసిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కావలి రూరల్ మండలం గౌరవరం మాజీ ఎంపిటిసి సూరే జయశ్రీ, సూరే శ్రీనివాసులరెడ్డి దంపతులు, సిరిపురం మాజీ సర్పంచ్ కమతం బలరాం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ పొనగంటి మాల్యాద్రి, అన్నగారిపాళెం మాజీ ఎంపిటిసి మక్కెం భాస్కర్‌లతో పలువురు వైసిపిలో చేరారు. కావలి జనతాపేటలోని బీద స్వగృహంలో వారందరికి వైసిపి కండువలు కప్పి ఆహ్వానించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని బీద మస్తాన్‌రావు తెలిపారు.

వైసిపిలో చేరిన మైనంపాటి దంపతులు... కావలి పట్టణ 11వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు మైనంపాటి జగదీష్, ఆయన సతీమణి మంజులవాణిలు సోమవారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సమక్షంలో వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి వైసిపి కండువలు కప్పి బీద వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని బీద హామీ ఇచ్చారు. రానున్న రోజులలో కావలి నియోజకవర్గంలో మరిన్ని చేరికలు వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కందుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘటిక సిద్దేశ్వరంలో మేకపాటి దంపతుల పూజలు



**సీతారామపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఘటిక సిద్దేశ్వరం ఆల యంలో పరమేశ్వరుడికి ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి దంపతులు మండ పార్టీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది వారిని ప్రత్యేకంగా స్వాగతించారు. తొలుత వినాయకుడి వద్ద పూజలు నిర్వహించి శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వారి గోత్రనామాలతో పూజలు చేసి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇష్టకామేశ్వరీ అమ్మవారి ఆలయం వద్ద కాశీనాయన ఆలయం వద్ద పూజలు నిర్వహించారు.

## జేవీవీడీ విద్యార్థులు 15న కాపు కార్పొరేషన్ ఆఫీసులో హాజరు కావాలి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** జనన్న విదేశీ విద్య దీవెన కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 15వ తేదీన తాడేపల్లి- విజయవాడలోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో తప్పనిసరిగా ఒరిజనల్ ధృవీకరణ సర్టిఫికేట్లతో హాజరు కావాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, జిల్లా అధికారి వై.వెంకటయ్య తెలిపారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ జేవీవీడీ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ప్రస్తుతం అబ్రాడ్‌కు వెళ్లి ఉన్నట్లయితే ఆ విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అయినా సర్వే తగిన అర్హత కలిగిన ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. బీసీ, ఈబీసీ, కాపు(బలిజ, ఒంటరి, తెలగ) విద్యార్థులు దరఖాస్తు సమయంలో పొందుపరిచిన సర్టిఫికేట్లు ఒరిజనల్ ధృవీకరణ సర్టిఫికేట్లను తప్పనిసరిగా తమ వెంట తీసుకొని హాజరు కావాలని కోరారు.

**పదిలో 100శాతం ఫలితాలు సాధించాలి:** ఈ ఏడాది మార్చి నెలలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో, బీసీ గురుకులాల్లో చదివే విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించేందుకు వసతి గృహ సంరక్షకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులు చదివే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వసతి గృహ సంరక్షకులు సంప్రదించి విద్యార్థుల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని మంచి ఫలితాలు సాధించేందుకు చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలపై సూచనలు సలహాలు తీసుకోవాలని సూచించారు. అలాగే సహాయ బీసీ సంక్షేమ అదికారులు ప్రతి రోజు కనీసం రెండు వసతి గృహాలను అయినా పర్యవేక్షించాలని అన్నారు. పదో తరగతిలో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేందుకు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని వసతి గృహ సంరక్షణ అధికారులతో కలిసి సమీక్షించాలని ఆయన ఏబీసీడబ్ల్యూఓలను కోరారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం



**సైదాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండల పరిధి లోని కలిచేడు గ్రామ పంచాయతీ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై సోమవారం ప్రచారం నిర్వహించారు. ముందుగా వడ్డెపాలెంలో ఉన్న రామమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పరిపాలనలో ఎక్కడా అభివృద్ధి చేసిన పాపాన పోలేదని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యంరాజు, దిలీప్ చౌదరి, రాజశేఖర్‌రాజు, వెంకటేశ్వరరెడ్డి, కేపీ రాజు, విజయశంకర్ నాయుడు, రమణయ్యనాయుడు, దశయ్యనాయుడు, కోటయ్య నాయుడు, ముఖేష్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**కావలి రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైజర్స్ కమ్యూనిటీ అసోసియేషన్ సహకారంతో కావలి 8వ వార్డు మున్సిపల్ హైస్కూలులో సోమవారం 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రి ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్ళు, షాపునర్స్, ఎరైజర్స్, స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు సుజాత అధ్యక్షత వహించి మాట్లాడారు. మున్సిపల్ పాఠశాలలో పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ విద్యాసామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి మాట్లాడుతూ అమెరికాకు చెందిన రైజర్స్ కమ్యూనిటీ అసోసియేషన్ సహకారంతో పేద విద్యార్థులను ప్రోత్సహించడం చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో కూడా పలు సంస్థల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కోరారు. మా సంస్థకు సహాయ సహకారాలు అందిస్తున్న నాగమల్లేశ్వరి, వారి టీం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, లక్ష్మిపావని, ట్రస్ట్ సభ్యులు అళహరి పద్మావతి, టి.లక్ష్మి, లక్ష్మి నిత్య, సాయి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.